RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in


సంపుటి : 13 సంచిక : 266 | శనివారం, మార్చి 07 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మినారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## 9నుంచి పార్లమెంట్ రెండోదశ సమావేశాలు

ఈ సమావేశాల్లోనే స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం

ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు



2లో

## ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

### - లొంగిపోవాల్సిందేనన్న ట్రంప్



**వాషింగ్టన్,మార్చి 6 :** ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ బేషరుతుగా లొంగిపోవాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ మేరకు తన సోషల్ మీడియా

మిగతా2లో...

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్

### - కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ జారీ




**న్యూఢిల్లీ,మార్చి 6 :** ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ రానున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. పంజాబ్, హర్యానా హైకోర్టు నుంచి జస్టిస్ లీసా గిల్‌ను ఏపీ హైకోర్టుకు బదిలీ


మిగతా2లో...

## 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

- సోషల్ మీడియాతో పిల్లలు నష్టపోవడానికి వీల్లేదు
- అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- 25 నూతన పాలసీలతో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- 3 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం
- పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం
- స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్
- లడ్డూ కల్తీ జరిగినా ఇంకా క్షమాపణలు చెప్పరా..?
- అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో సిఎం బాబు



**అమరావతి,మార్చి 6 :** రాష్ట్రంలో 13 ఏళ్లలోపు వారికి సామాజిక మాధ్యమాలను బ్యాన్ చేసే అంశంపై చర్చిస్తున్నామని ఏపీ శాసనసభలో ముఖ్య మంత్రి చంద్రబాబు తెలిపారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవడానికి వీల్లేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చలవిడితనంపై ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఓ సిఫార్సు కూడా చేశారని సీఎం తెలిపారు. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం ప్రసంగించారు.



సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవద్దనే సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నారు. స్వప్రయోజనాల కోసం సాంకేతికతను ఉపయోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని , దానికి బానిసై చెడుకు ఉపయోగిస్తే నాశనమవుతారని అన్నారు. 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని సూచన వచ్చిందని, వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని, 13-16 ఏళ్ల

మిగతా2లో...

## ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

- మా అందరి మద్దతుతోనే గెలిచాం
- మాటలు, మూటలతో గెలిచి రాలేదు
- మా వద్ద ఎలాంటి అక్రమ సంపాదనా లేదు
- వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి మద్దుతగా నిలిచా..
- మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 6 :** చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన

మిగతా2లో...

## టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతల స్వీకరణ



2లో

## సివిల్స్ ఫలితాలు విడుదల

● సత్తాచాటిన తెలుగు అభ్యర్థులు ● అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్



**న్యూఢిల్లీ,మార్చి 6 :** సివిల్స్ పరీక్ష ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుక్రవారం విడుదల చేసింది. ఈ పరీక్షల్లో అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. రాజేశ్వరి సువే రెండో స్థానంలో నిలిచారు. ఆకాన్ష్ ధుల్ మూడో ర్యాంక్ పొందారు. రాఘవ్ ఝున్ ఝున్ వాలా నాలుగో ర్యాంక్ సాధించారు. ఈ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల్లోని అభ్యర్థులు సత్తా చాటారు. సృజన (55వ ర్యాంక్), డీఎస్‌కే ప్రచేత్ (193వ ర్యాంక్), ఎస్. వర్షిత్‌రెడ్డి (259వ ర్యాంక్), ఎం.పవన్‌కుమార్‌రెడ్డి (297వ ర్యాంక్),

మిగతా2లో...



2లో

## నాచారం బ్రహ్మోత్సవాలకు కెసిఆర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్,మార్చి 6 :** బీఆర్ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను నాచారం గుట్ట శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం ప్రతినిధులు కలిశారు. ఈ నెల 8 నుంచి 19 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు

మిగతా2లో...

## అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

● వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి ● సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్,మార్చి 6 :** అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడ వైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు.

మిగతా2లో...

## మూసీ చుట్టూ నైట్ టూరిజం అభివృద్ధి

### కొత్వాల్ గూడ ఎకో పార్క్ ప్రారంభించిన సిఎం రేవంత్



**రంగారెడ్డి,మార్చి 6 :** మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్ గూడ ఎకో పార్కును శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫామ్‌హౌస్‌లో ఉన్నవారికి పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. నేను సీఎం అయిన తర్వాత రేషన్ కార్డు ఇచ్చా. సన్నబియ్యం ఇచ్చా. ఫ్రీ బస్సు పథకం ఇచ్చా. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మహిళలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని అన్నారు.

మిగతా2లో...

## నా...మాట!

యువత కాలక్షేపం కోసం సమయాన్ని వృధా చేస్తున్నారు..
కుటుంబ ఆర్థిక ఇబ్బందుల దృశ్య,కొద్దిపాటి చదువులకే స్వస్తి పలికి,ఇంట్లోనే
ఉంటున్నారు..తల్లిదండ్రులకు చేదోడు,వాదోడుగా ఉండాల్సిన,
పుత్రరత్నాలు,వాట్సాప్ చాటింగ్ లతో,
ఇంస్టాగ్రామ్ స్నేహితులతో,ఫేస్బుక్ లో,పరిచమైన
వ్యక్తులతో అర్ధరాత్రి వరకు ఆన్లైన్లో ఉంటూ,
ప్రేమ పేరుతో సమయాన్ని సంక నాకిస్తున్నారు..
ఇంకా కొంతమంది యువతీ,యువకులు
కష్టపడి పని చేయకుండా,డబ్బు సంపాదన కోసం ఆలోచించకుండా,జల్సాలకు
అలవాటు పడి,గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై కన్నవాళ్లకు
భారంగా మారుతున్నారు..అతిచిన్న వయసులో,ఆడపిల్లలు తల్లిదండ్రులను
ఎదిరించి,ప్రేమ పెళ్లిళ్లు చేసుకుంటున్నారు..
కట్టుకున్నోడు కామ వాంఛ తీర్చుకొని,ఒక్కరిద్దరూ పిల్లలకు జన్మనిచ్చి,ఆ తరువాత
మొఖం చాటేస్తున్నాడు..కులాంతర వివాహం అంటూ పరువు హత్యల్లో
సచ్చిపోతున్నారు..ప్రతి మనిషిలో ఏదో ప్రతిభ ఉంటుందని తెల్సుకోలేని
నేటితరం,లక్ష్యం కోసం కాకుండా,
జీవితాన్ని ఎంజాయ్ కోసం గడుపుతున్నారు..

పెద్దపల్లి రాజన్న : 9848174314

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

(మొదటి పేజీ తరువాయి)

లోపు వారికి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు.రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి అవినీతిని కట్టడి చేశామని సీఎం చెప్పారు. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను మారుస్తున్నామని.. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపిందని సీఎం తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు వేశారని ముఖ్యమంత్రి వివరించారు. 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నారన్నారు. పల్లె పండుగ, అడవి తల్లి బాట పేరిట గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గోశాలల నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. 9 కోట్ల పనిదినాలు కల్పించేలా కూడా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని సీఎం తెలిపారు. నరేగా నుంచి వీబీజీ రామ్ జీ పథకానికి మార్పు జరిగిందన్నారు. బడ్జెట్ తగ్గకుండా ఆ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుందామన్నారు సీఎం. పల్లెల్లో కొత్త వెలుగులు చూసేందుకు ఉప ముఖ్యమంత్రి తీసుకుంటున్న కార్యక్రమాలను స్వాగతిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలోనూ వివిధ సంస్కరణల్ని అమలు చేసి నైపుణ్యం పెంచేలా చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసుకున్నామని సీఎం తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా నిర్ణయం తీసుకుంటున్నామని.. మూడు ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుప్రీం కోర్టు అనుమతితో కర్నూలుకు హైకోర్టు బెంచ్ సాధించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై సంకల్పం చేస్తామన్నారు. ఉగాదికి 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించేలా చర్యలు చేపడుతున్నామని సీఎం తెలిపారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడుతున్నామన్నారు ముఖ్యమంత్రి. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గిన్నీస్ రికార్డు సాధించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డేను నిర్వహించామన్నారు. 'రాష్ట్రంలో ఈ విధ్వంస యాత్రలు ఏమిటి.. టైర్ల కింద మనుషుల్ని తొక్కించి నింద ప్రభుత్వంపై వేస్తారు. పరామర్శలకు వెళ్లి బలప్రదర్శనలు చేయటం ఏమిటి. 5 కిలోమీటర్లను 6-7 గంటల ప్రయాణం ఎవరైనా చేస్తారా? ప్రతిపక్షంలో ఉండి పెట్టుబడులు రాకుండా ఇష్టానుసారం మాట్లాడతారా? మేం అధికారంలోకి వస్తే పెట్టుబడులు రద్దు చేస్తామంటూ హెచ్చరికలు చేయటం ఏమిటి? దేశంలో ఏ రాజకీయ పార్టీ ఈ విధంగా వ్యవహరించలేదు' అంటూ సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేశారని సీఎం విమర్శించారు. తెలియకుండా జరిగిన నేరంకాదని.. కుట్రతోనే కావాలని చేసిన నేరం ఇది అని అన్నారు. ఏడు కొండలను రెండు కొండలు చేసినప్పటి నుంచే ఈ కుట్ర కొనసాగుతోందని వ్యాఖ్యలు చేశారు. ఎన్డీడీబీ ఇచ్చిన నివేదికలో కూడా 'అది కల్తీ నెయ్యి' అని స్పష్టంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా హిందూ మఠాలు, పీఠాలు ముక్త కంఠంతో వ్యతిరేకించినా కనీసం ఆ పార్టీ క్షమాపణ చెప్పలేదని సీఎం అన్నారు. ప్రభువా క్షమించు అంటూ సాక్షి పత్రికలో పెద్ద ఎత్తున వార్తలు రాయించుకున్న వ్యక్తి నైవేద్యం కల్తీ చేసి క్షమాపణలు చెప్పరా అని నిలదీశారు. మత సామరస్యాన్ని గౌరవిస్తూ క్షమాపణ చెప్పకుండా దౌర్జన్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనమండలిలోనూ ఇదే అంశంపై గొడవ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తారా అంటూ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు కొనసాగిస్తున్నామని, వచ్చే ఏడాదికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు.

# ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు.ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నా రు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా?.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండి పడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా?.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా? అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య, దామోదర రాజనర్సింహాలు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

(మొదటి పేజీ తరువాయి)

మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో ఔఊ163 (గతంలో ఔఊ-202) మీద నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు. 5 మే, 2025 నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ ఫ్లై ఓవర్‌ను ఘనంగా ప్రారంభించారని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తనతోపాటుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ్గ ÷÷-ల ఓవర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తి కాలేదని అన్నారు. దీని నిర్మాణం జరిగి, ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్నప్పటికీ దీని కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తిస్థాయిలో జరగలేదని తెలిపారు. భూసేకరణ విషయంలో కొన్ని శక్తులు అడ్డుతగులుతోండటంతో అనవసరంగా తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది 2018లో మంజూరయినప్పటికీ లేని సమస్యలు సృష్టించి భూసేకరణ పూర్తి కాకుండా కుట్రలు చేసి సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరగనివ్వకపోవడంతో ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అప్పటి సీఎం కె. చంద్రశేఖరరావు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి అనేకసార్లు తెలియజేశానని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ మంత్రులకు స్వయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా అనేకసార్లు తెలియజేశారని అన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్, ఇతర సంబంధిత అధికారుల దృష్టికి తాను కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లి అనేకసార్లు మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసినప్పటికీ, ఈ సమస్య ఓ కొలిక్కి రాలేదని చెప్పుకొచ్చారు. భూసేకరణకు సంబంధించిన భూమికి రూ. 2.54 కోట్ల పరిహారం లబ్దిదారులకు ప్రభుత్వం చెల్లించినప్పటికీ మధ్య దళారులు అడ్డుకుంటున్నారని అన్నారు.

# రాజ్యసభ నామినేషన్ల పరిశీలన

- స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ
- సింఘ్వీ, వేం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లే..

**హైదరాబాద్,మార్చి 6 :** రాజ్యసభ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పత్రాలు పరిశీలన శుక్రవారం పూర్తయింది. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన సాయి అనే వ్యక్తి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. రాజ్యసభ అభ్యర్థిగా బలపరుస్తూ 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు నామినేషన్ పత్రాలు ఉండాలని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. కానీ ఆ సంతకాలు సాయి దాఖలు చేసిన నామినేషన్ పత్రాలపై లేవని అధికారులు వివరణ ఇచ్చారు. అందువల్ల ఈ పత్రాలను తిరస్కరించినట్లు వారు తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ బరిలో నిలిచిన అభ్యర్థులు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. అభిషేక్ సింఘ్వీకి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వరుసగా మరోసారి అవకాశం కల్పించింది. ఇక వేం నరేందర్ రెడ్డిని తొలిసారిగా రాజ్యసభకు ఎంపిక చేసింది. అసలు అయితే రాజ్యసభ సీటు ఒకటి అభిషేక్ మను సింఘ్వీకి కేటాయిస్తున్నట్లు పార్టీ అధిష్ఠానం గతంలో ప్రకటించింది. ఇక మరో రాజ్యసభ పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో చాలా మంది పోటీ పడ్డారు. దాదాపు 16 మందితో కూడిన జాబితాను సిద్ధం చేసి .. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తీసుకు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఎంపిక చేశారు

# తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ

- కాంగ్రెస్ అధిష్టానం నియామకం



**హైదరాబాద్,మార్చి 6 :** తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సీనియర్ నాయకురాలు, వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణను పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఎర్రబెల్లి స్వర్ణకు వరంగల్ జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో ఆమె వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పనిచేశారు. 2002లో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికైన ఆమె, నగరానికి మొట్టమొదటి మహిళా మేయర్‌గా సేవలందించి నగరాభివృద్ధిలో తనదైన ముద్రవేశారు. కాంగ్రెస్ పార్టీలో సుధీర్ఘ కాలంగా కొనసాగుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా కూడా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధత ఉండటం వల్ల అధిష్ఠానం ఆమెపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. ఎర్రబెల్లి స్వర్ణ నియామకం పట్ల జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మూసీ చుట్టూ నైట్ టూరిజం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం. అభివృద్ధి విషయంలో రాజకీయాలు లేవు. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదు. అందర్నీ కలుపుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్వాలగూడలో ఎకో హిల్ పార్క్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బుద్వేల్ లేఅవుట్‌తో కలిపే రేడియల్ రోడ్-2 ఇంటర్‌చేంజ్‌కు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మల్లు రవి,ఎంఎల్ ఏలు ప్రకాష్ గౌడ్, మల్‌రెడ్డి రంగా రెడ్డి ,సీఎం మాజీ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులుహాజరయ్యారు. ఈ సందర్భంగా ఎకో హిల్ పార్క్ ను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించి పరిశీలించారు.

# నాచారం బ్రహ్మోత్సవాలకు కెసిఆర్‌కు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

ఆలయ అర్చకులు కేసీఆర్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్ , ఈవో రంగాచారి , అర్చకులు పాల్గొన్నారు.

# 9నుంచి పార్లమెంట్ రెండోదశ సమావేశాలు

**న్యూఢిల్లీ,మార్చి 6 :** కేంద్ర బడ్జెట్‌పై రెండో దశ సమావేశాలు ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి దశ సమావేశాలు అర్ధాంతరంగా వాయిదాపడ్డాయి. సభలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో సమావేశాల్ని వాయిదా వేశారు. రెండో దశ బడ్జెట్ సమావేశాల్లోనే ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెడతారు. తర్వాత దీనిపై చర్చ, ఓటింగ్ ఉంటాయి. ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే వరకు స్పీకర్ చైర్‌లో ఓం బిర్లానే ఉంటారు. సోమవారం ప్రారంభం కానున్న చర్చ సమయంలో మాత్రం ఆయన సాధారణ ఎంపీలాగే సభలో కూర్చుంటారు. పార్లమెంట్ నిబంధనల ప్రకారం ఒక ఎంపీగా.. తన స్పీకర్ పదవిని రక్షిస్తూ మాట్లాడే అవకాశం కూడా ఉంటుంది. తాజా సమావేశాలు ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి. వచ్చే వారం లోక్‌సభలో స్పీకర్‌పై కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం పెట్టబోతుంది. ఈ నేపథ్యంలో ఈ తీర్మానంపై ఉత్కంఠ నెలకొంది. అందుకే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. ప్రతి ఒక్కరూ సభలో చర్చ, ఓటింగ్ సందర్భంగా అందుబాటులో ఉండాలని ఆదేశించాయి. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను పదవి నుంచి తొలగించాలని కోరుతూ గత నెలలోనే కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానానికి నోటీస్ ఇచ్చాయి. దీనిపై ఈనెల 9, 10 తేదీల్లో చర్చ, అనంతరం ఓటింగ్ జరగనుంది. అందువల్ల ఈ రెండు రోజుల్లో తమ ఎంపీలు అందరూ సభకు హాజరవ్వాలని, అందుబాటులో ఉండాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. ఈ మేరకు తమ ఎంపీలు సభలో ఉండి, ప్రభుత్వానికి మద్దతు తెలపాలని బీజేపీ సూచించింది. స్పీకర్ ఓంబిర్లా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని కోరుతూ గత నెలలో ప్రతిపక్షాలకు చెందిన 118 మంది ఎంపీలు సంతకాలు చేసి, నోటీసులు ఇచ్చారు. అయితే, నోటీసు ఇచ్చిన తర్వాత నుంచి సభ వాయిదా పడి కార్యకలాపాలు నిలిచిపోయాయి.

# ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

వేదిక ట్రూత్ సోషల్‌లో తాజాగా పోస్టు పెట్టారు. ఇరాన్‌తో యుద్ధం మొదలై నేటికి 7వ రోజు కావడంతో ట్రంప్ ఈ మేరకు స్పందించారు. ఇరాన్ లొంగిపోయిన అనంతరం దేశాన్ని ముందుకు నడిపించే నాయకత్వ ఎంపిక ఉంటుందని అన్నారు. ఆ తరువాత ఇతర మిత్రదేశాలతో కలిసి తాము ఇరాన్ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తామని చెప్పారు. ఇరాన్‌కు అద్భుత భవిష్యత్తు ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే, ఇరాన్ యుద్ధంపై ఐరోపా దేశాల్లో కూడా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ యుద్ధానికి యస్ చెప్పేది లేదని స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంఛెజ్ స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ఇరాన్‌పై అమెరికా యుద్ధం ఒక అసాధారణ తప్పిదమని వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై దాడులకు వీలుగా స్పెయిన్ దక్షిణ భాగంలో సైనిక స్థావరాలను కలిసి నిర్వహిద్దామన్న ట్రంప్ ఆఫర్‌ను కూడా ప్రధాని శాంఛెజ్ తిరస్కరించారు. ఇక యుద్ధం ఇలాగే మరో రెండు మూడు వారాల పాటు కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని ఖతర్ ఇంధన శాఖ మంత్రి తాజాగా హెచ్చరించారు. బ్యారెల్ ముడి చమురు ధర 150 డాలర్లకు చేరే అవకాశం ఉందని వార్నింగ్ ఇచ్చారు.

# ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్

(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జస్టిస్ లీసా గిల్ ఏపీ హైకోర్టులో తొలుత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఏప్రిల్ నెలలో ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ వెంటనే జస్టిస్ లీసా గిల్ ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఏపీ హైకోర్టు చరిత్రలో తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ రికార్డు సృష్టించనున్నారు.

# టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతల స్వీకరణ

**తిరుమల,మార్చి 6 :** టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ రవిచంద్ర తిరుమల వేంకటేశ్వరుడి ఆలయంలో శుక్రవారం ఉదయం 7.34 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. వేంకటేశ్వరుడిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. తిరుమల యాత్రికులకు సాటి యాత్రికుడిగా సేవ చేస్తానని చెప్పారు. యాత్రికుల నుండి చాలా సలహాలు సూచనలు వచ్చాయని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో ప్రజలకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

# సివిల్స్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

వి. విక్రమసింహారెడ్డి (541వ ర్యాంక్), గుమ్మల శ్వేత (573వ ర్యాంక్), పోతుపురెడ్డి భార్గవ్ (537వ ర్యాంక్), పుదారి రాహుల్ (748వ ర్యాంక్), కత్తిమాని అనిరుధ్ (786వ ర్యాంక్), కోరపాతుల శ్రీకర్‌రాజు (806వ ర్యాంక్), ఇస్లావత్ శ్రీరామ్ హర్ష (823 ర్యాంక్), కట్టా ప్రత్యూష (908వ ర్యాంక్), గోగుల రాజశేఖర్ (920వ ర్యాంక్), గుగులోతు జితేందర్ నాయక్ (939వ ర్యాంక్) సాధించారు. ఈ పరీక్షా ఫలితాలు విడుదలైన 15 రోజుల్లో వెబ్ సైట్‌లో మార్కులు అప్ లోడ్ చేస్తామని యూపీఎస్సీ ప్రకటించింది. మరిన్ని వివరాలు కోసం ఈ ఫోన్ నెంబర్లు.. 23385271, 23381125, 23098543 సంప్రదించాలని ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సూచించింది. ఉదయం 10 నుంచి 05.00 గంటల మధ్య సంప్రదించాలని యూపీఎస్సీ స్పష్టం చేసింది. గతేడాది అంటే.. 2025లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఆగస్ట్, సెప్టెంబర్‌లో మెయిన్స్ పరీక్షలు చేపట్టారు. వాటిలో అర్హత పొందిన వారికి ఈ ఏడాది ఫిబ్రవరిలో మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ చివరి వడపోతలో మొత్తం 1087 మంది అభ్యర్థులు సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు గ్రూప్ ఎ, గ్రూప్ బిలో వివిధ సెంట్రల్ సర్వీస్‌లో వీరంతా చేరనున్నారు.

# లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామం

- నిందితుల ఆస్తులు అటాచ్ చేసిన ఇడి

**అమరావతి,మార్చి 6 :** ఏపీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో పలువురి నిందితుల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డి, చాణక్యలకు సంబంధించిన రూ.441 కోట్ల ఆస్తులను శుక్రవారం అటాచ్ చేసింది ఈడీ. ఈ మొత్తంలో స్థిర, చరాస్తులు ఉన్నాయి. షెల్ కంపెనీల ద్వారా రూ.104 కోట్లు వీరు కొల్లగొట్టారంటూ ఈడీ వివరించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. అటాచ్ చేసిన జాబితాలో బ్యాంక్ బ్యాలెన్స్‌లు, ఫిక్స్ డ్ డిపాజిట్లు, భూములు ఉన్నాయి. ఇక కసిరెడ్డి రాజశేఖర రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, అనుబంధ సంస్థలకు చెందిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. బూనేటి చాణక్యకి సంబంధించిన సంస్థల ఆస్తులను అటాచ్ చేసింది. దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి కుటుంబ సభ్యులు, అనుబంధ సంస్థల ఆస్తులను అటాచ్ చేశారు. అలాగే మనీ లాండరింగ్ కేసులో భాగంగా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. తాత్కాలికంగా ఈ ఆస్తులను అటాచ్ చేసింది. హైదరాబాద్ ఈడీ జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ చర్యలు తీసుకుంది.

RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

హైద్రాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మొదటి రోజు ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రత

- పాల్గొన్న పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 6:-
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (మార్చి 6 నుండి జూలై 12 వరకు) 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ప్రభుత్వ కార్యాలయల పరిశుభ్రత కార్యక్రమము కొంగరకలాన్ డివిజన్ – 54 జిహెచ్ఎంసి, హాలో లైబ్రరీ కార్యాలయం నందు పరిశుభ్రత కార్యక్రమం వీధుల శుభ్రప రుచుట, డ్రైనేజీ క్లీనింగ్ కార్యక్రమాలు చేపటరు, ఈ కార్యక్రమలో, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని ప్రజలకు ఇబ్బంది సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తేవాలని సూచించారు, కొత్తగా రేషన్ కార్డులు తీసుకొని వారికి తీసుకునే విధంగా ఇందిరమ్మ ఇండ్లు రాని వాళ్లకు వచ్చే విధంగా అందరికీ సహకరించాలని అధికారులకు సూచించారు. గృహ జ్యోతి కార్యక్రమంలో 200 యూనిట్లు కంటే తక్కువ ఉన్నవారికి ప్రతి ఒక్కరికి ఈ అవకాశాన్ని కల్పించాలని సూచించారు. ఇలాంటి స్కీములకు ప్రాధాన్యం ఇచ్చి ఎవరికైనా రాని వాళ్ళు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు, ప్రజలందరూ పారిశుద్ధ్యం పాటిస్తే ఆరోగ్యం బాగుంటుందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అదనపు జిల్లా కలెక్టర్, ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి, ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఎస్ డబ్ల్యూ ఎం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్లు, ఎస్ డబ్ల్యూ ఎం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆదిభట్ల సర్కిల్ అధికారులు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# కుమ్మెర బాధితులకు న్యాయం కై నిరసన చేపట్టిన

- రజక, సామాజిక, ప్రజా సంఘాలు



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 6:- నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో పసిపాపను కాలుతో తన్ని చంపిన పెత్తందారులందరిని వెంటన అరెస్టు చేయాలని, హత్య కేసు నమోదు చేయాలని. కేసును జాప్యం చేస్తున్న డి.ఎస్.పి,సీఐ, ఎస్సై లను తక్షణమే సస్పెండ్ చేయాలని కోరుతూ నిన్నాటి రోజున హైదరాబాద్ సచివాలయం ముట్టడి చేసిన సందర్భంగా అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లో బంధించిన దానికి నిరసనగా ఈరోజు రేపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు జరిగింది అందులో భాగంగా వీరనారి ఐలమ్మ విగ్రహం వద్ద రజక, వృత్తిదారుల సంఘం సామాజిక ,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చింతలకుంట ఐలమ్మ విగ్రహం దగ్గర నుండి ఎల్బీనగర్ వరకు నిరసన కార్యక్రమం చేపట్టి ర్యాలీగా తరలినారు ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం బాలకృష్ణ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సి మల్లేష్ చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ బి కాశయ్య,వి అరవింద్ వి దుర్గేష్ మనసురాబాద్ ఐత రాజు జంగయ్య రమేష్ ఎల్బీనగర్ వెంకటయ్య శ్రీనివాస్ ప్రజాసంఘాల నాయకులు గోపీనాయక్, వీరన్న,కాశయ్య ఎఈబ మాజీ ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్రం అధ్యక్షులు,మల్లేష్, గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపి నాయక్. లక్ష్మణ్ నాయక్. శ్రీను నాయక్, సత్యనారాయణ అడ్వకేట్ అరుణ్ కుమార్ మహిళా సంఘాల నాయకురాలు ఐద్వా రాధమ్మ గంగమ్మ, విజయ, రాములమ్మ. వెంకటమ్మ, రెడ్డమ్మ నాయకురాలు మీర్పేట్ డివిజన్ అధ్యక్షులు పి బాబు ఎం మల్లేష్ ఆర్టీసీ మల్లేష్ లక్ష్మణ్ వేణు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 6:- హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)ను మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై ఇద్దరూ చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మున్సిపల్ ఎన్నికల్లో సందర్భనగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల్లో అరెస్ట్ జైలు జీవితం గడిపిన బాల్క సుమన్ ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యారు. అనంతరం హైదరాబాద్‌కు చేరుకున్న ఆయన, తెలంగాణ భవన్‌లో కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని తన పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆయనకు ధైర్యం చెప్పి, పార్టీ కోసం సూచించినట్లు సమాచారం. రాజకీయ ఒత్తిళ్లు, అక్రమ కేసులు వచ్చినా వెనుకడుగు వేయకుండా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించాలని బాల్క సుమన్‌కు సూచి ంచినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.కేసీఆర్‌ను కలిసిన తర్వాత బాల్క సుమన్ మీడియాతో మాట్లా డుతూ, పార్టీ నాయకత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ప్రజా సమస్యలపై మరింతగా పనిచే స్తానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ఘనంగా ప్రారంభం





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 6:-
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం: ప్రజలకు మెరుగైన పాలన అందించాలనే లక్ష్యంతో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఆధ్వ ర్యంలో "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్ర మాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బ ంది, శానిటేషన్ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అధికారులు సిబ్బంది ప్రజా సేవను మెరుగుపరచేందుకు ప్రతిజ్ఞ కూడా చేశారు.
మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్ర మాలను వేగవంతం చేయడం, పరిశుభ్రతను మెరుగుపరచడం, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం లక్ష్యంగా ఈ ప్రణాళిక అమలు చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమాలు మార్చి 6 నుండి మార్చి 15 వరకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని, అందరూ చురుకుగా పాల్గొని మున్సిపాలిటీకి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజా పాలనలో కొత్త మార్పులు తీసుకురావడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలి







(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 6:-
రంగారెడ్డి జిల్లా: ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పి.మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు నారాయణ రెడ్డి, మను చౌదరి, దీపక్ తివారి, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి ప్రధాన అంశాలపై చర్చించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు వస్తుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి ఐటీ, పరిశ్రమల వాణిజ్య శాఖ మంత్రి మాట్లాడుతూ.. రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో జవాబుదారీ తనంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ అందని వారిని గుర్తించి నిర్లక్ష్యం వహించకుండా అమలు కాని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు. శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 99 రోజుల పాటు చేపట్టే ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో 10 అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల వద్దకే అధికారులు వస్తున్నారన్నారు. ఇప్పటికీ రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లను కేటాయించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 8 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. హౌసింగ్ ద్వారా ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ అవగాహన సమావేశంలో శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, వీర్లపల్లి శంకరయ్య, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిలతో పాటు వివిధ శాఖల చైర్మన్లు, జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆఫీస్ కార్యాలయంలో మెగా మహిళ ఆరోగ్య శిబిరం





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 6:-
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ కలెక్టరేట్ ఆఫీస్ కాంప్లెక్స్ లో మెగా మహిళ ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో గైనకాలజీ,జనరల్ మెడిసిన్ , ఆర్థోపెడిక్ డెర్మటాలజీ , ఆప్తాల్మాలజీ ఇఎన్టి డెంటల్ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్యం ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి, పర్యవేక్షించారు. కలెక్టరేట్ కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు శిబిరంలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా మమోగ్రామ్ అల్ట్రాసౌండ్ పాప్ స్మియర్ పరీక్షలను కూడా నిర్వహించారు.ఈ ఆరోగ్య శిబిరం ద్వారా వివిధ విభాగాల లో జనరల్ మెడిసిన్ 216మంది ,ఈ న్ టి 112, గైనకాలజీ 123 , ఆప్తమాలజీ 124, డెంటల్ 113 , ఆర్థోపెడిక్ 103, డెర్మటాలజి 111 ,మహిళా ఉద్యోగులు తమ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని అవసరమైన వైద్యసేవలు పొందారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారులు వైద్య సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యువ దంత వైద్యుడు డాక్టర్ మార్త ఆంజనేయులు గారి దాతృత్వం

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి :యల్ బి నగర్
కోకాపేట భవన నిర్మాణానికి ఐదు లక్షల విరాళం ప్రకటన
మొదటి విడతగా లక్ష రూపాయల చెక్కు అందజేత



పెరిక కులస్తులకు ఉచిత సేవలు అందిస్తానని ప్రకటించిన డాక్టర్ ఆంజనేయులు నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం తానేదార్ పల్లి గ్రామానికి చెందిన యువ వైద్యుడు డాక్టర్ మార్త ఆంజనేయులు గారు పెరిక కులం పట్ల అభిమానాన్ని, సేవా గుణాన్ని చాటుకున్నారు. కోకాపేటలో నిర్మిస్తున్న పెరికకుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. దీనిలో తొలి విడతగా లక్ష రూపాయల చెక్కును ఈరోజు ది. 6-3-2026 న రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్ లకు అందజేశారు. తన తల్లి శ్రీమతి మార్త లక్ష్మమ్మ జ్ఞాపకార్థం, తన తండ్రి మార్త లక్ష్మయ్య గౌరవార్థం కోకాపేట పెరిక భవన్లో గది నిర్మించడం కోసం ఈ విరాళం అందిస్తున్నట్లు ఆంజనేయులు తెలిపారు. పెరిక భవన్ కు విరాళం అందించడంతోపాటు, పెరిక కులస్తులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని కూడా ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయులు చెప్పారు. ఓపి సేవలు ఉచితంగా అందించడం తోపాటు, సర్జరీలు ఇతర సేవలకు 50 శాతం సబ్సిడీ అందిస్తానని ప్రకటించారు. ఉదారంగా విరాళం ప్రకటించి, ఉచిత వైద్య సేవలు అందించడానికి ముందుకు వచ్చిన డాక్టర్ ఆంజనేయులు గారిని రాష్ట్ర పెరిక సంఘం గౌరవ అధ్యక్షుడు మద్ద లింగయ్య గారు , రాష్ట్ర సంఘం ముఖ్య సలహాదారులు శ్రీరాం భద్రయ్య గారు, మాజీ అధ్యక్షులు శ్రీరామ్ దయానంద్ గారు , దాసరి మల్లేశం గారు, కోకాపేట భవన నిర్మాణ కమిటీ చైర్మన్ సుందరి వీరభాస్కర్ గారు, నిర్మాణ కమిటీ కో- చైర్మన్ చుంచు ఉషన్న గారు,రాష్ట్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్ గారు, పెరిక విద్యార్థి వసతి గృహం అధ్యక్షుడు డాక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు గారు, ప్రధాన కార్యదర్శి అచ్చా రఘుకుమార్ గారు, సంక్షేమ సమితి అధ్యక్షుడు బత్తిని పరమేష్ గారు, పరపతి సంఘం అధ్యక్షుడు అంది శ్రీనివాస్ గారు, భవన నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి కుంచాల శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# కెసిఆర్ కు లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు ఆహ్వానం

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 6: బి.ఆర్.ఎస్ అధినేత , తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ని గజ్వేల్ నియోజకవర్గంలోని శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం - నాచారం గుట్ట ప్రతినిధులు గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డితో కలిశారు. ఈ నెల 8 నుండి 19 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా కోరుతూ ఆలయ చైర్మన్ రవీందర్ , ఈఓ రంగాచారి , అర్చకులు శుక్రవారం కేసీఆర్ కి ఆహ్వాన పత్రికను , స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.సందర్భగాఆలయఅర్చకులుకేసీఆర్ ని ఆశీర్వదించారు.



RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి, పెరిక కుల పెద్దలు బోడకుంటి ప్రభాశంకర్ గారి భారీ చేయూత.


- కోకాపేట పెరిక భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయల విరాళం ప్రకటన
- పెరిక కుల సంక్షేమ సమితికి కూడా 5 లక్షల విరాళం అందచేసిన మహానుభావులు
- పెరిక గర్జన నిర్వహణ కోసం గతంలో 3 లక్షల విరాళం
- కుల సంఘ కార్యక్రమాలకు ఇతోధికంగా సహాయం అందిస్తూ అభివృద్ధికి తోడ్పడుతున్న ప్రభా శంకర్ గారు.
- కుల సంఘం కార్యక్రమాలపై సంఘం నాయకులతో విస్తృతంగా చర్చించిన ప్రభాశంకర్
- పెరికకుల సంఘం కార్యక్రమాలు చాలా గొప్పగా నడుస్తున్నాయని ప్రశంస



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి నాంపల్లి**

హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి, పెరిక కుల సంఘం సీనియర్ నాయకులు బొడకుంటి ప్రభాశంకర్ గారితో తార్నాక లోని ఎగ్జిబిషన్ సొసైటీ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర పెరిక సంఘం నాయకులు ఈరోజు సమావేశం అయ్యారు. రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్, మాజీ అధ్యక్షులు శ్రీరామ్ దయానంద్, ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, పెరిక విద్యార్థి వసతిగృహం ప్రధాన కార్యదర్శి అచ్చా రఘుకుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి అంకతి విజయ్ కుమార్, మల్కాజిగిరి అధ్యక్షుడు దిడ్డి రాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పెరిక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలపై సుదీర్ఘ ంగా చర్చ జరిగింది. కోకాపేటలో ఆత్మగౌరవ భవన నిర్మాణం చాలా గొప్పగా జరుగుతున్నదని ప్రభాశంకర్ గారు ప్రశంసించారు. ఎల్బీనగర్ లో చేపట్టిన లేడీస్ హాస్టల్ నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ సంఘం, పరపతి సంఘం నిర్వాహణ గురించి కూడా ఆరా తీశారు. మొత్తంగా రాష్ట్రంలో అన్ని కులాల కంటే పెరిక కులం ఉన్నతంగా ఉందనే సంకేతాలు అందుతున్నాయని ప్రశంసించారు.. ఈ సందర్భంగా ప్రభా శంకర్ గారు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. కోకాపేటలో నిర్మిస్తున్న ఆత్మగౌరవ భవనానికి 10 లక్షల రూపాయల భారీ విరాళం ప్రకటించారు. త్వరలోనే ఈ డబ్బులను బ్యాంకు ఖాతాలో జమ చేస్తానని వారు వెల్లడించారు. పెరికకుల సంక్షేమ సమితికి కూడా గతంలో ప్రభాశంకర్ గారు ఐదు లక్షల రూపాయల విరాళం అందించి శాశ్వత ట్రస్టీ గా కొనసాగుతున్నారు. పెరిక విద్యార్థి వసతిగృహం, పెరిక పరపతి సంఘం లో కూడా ప్రభాశంకర్ గారు సభ్యులుగా చేరడంతో పాటు అనేక మందిని చేర్పించారు. 2012 లో హైదరాబాదులో నిర్వహించిన పెరిక గర్జన కోసం కూడా అత్యధికంగా మూడు లక్షల విరాళం ఇచ్చి పెరిక కుల ఉద్యమంలో ప్రభాశంకర్ గారు ముఖ్యపాత్ర పోషించారు. ప్రభాశంకర్ గారి తండ్రి పాపయ్య గారు కూడా రాష్ట్ర పెరిక సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరు. పెరిక సంఘం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న చరిత్ర ఉంది. ప్రస్తుతం కోకాపేట భవనానికి విరాళం ప్రకటించడంతోపాటు, గతంలో కుల సంఘం తరపున ఏ కార్యక్రమం నిర్వహించిన తోడ్పాటు అందించిన ప్రభా శంకర్ గారికి రాష్ట్ర పెరిక సంఘం గౌరవ అధ్యక్షుడు మద్ద లింగయ్య గారు , రాష్ట్ర సంఘం ముఖ్య సలహాదారులు శ్రీరాం భద్రయ్య గారు, మాజీ అధ్యక్షులు శ్రీరామ్ దయానంద్ గారు , దాసరి మల్లేశం గారు, బోలిశెట్టి వీరయ్య గారు,కోకాపేట భవన నిర్మాణ కమిటీ చైర్మన్ సుందరి వీరభాస్కర్ గారు, నిర్మాణ కమిటీ కో- చైర్మన్ చుంచు ఉషన్న గారు,రాష్ట్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్ గారు, పెరిక విద్యార్థి వసతి గృహం అధ్యక్షుడు డాక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు గారు, ప్రధాన కార్యదర్శి అచ్చా రఘుకుమార్ గారు, సంక్షేమ సమితి అధ్యక్షుడు బత్తిని పరమేష్ గారు, పరపతి సంఘం అధ్యక్షుడు అందె శ్రీనివాస్ గారు, భవన నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి కుంచాల శ్రీనివాస్ గారు తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు..

# కచ్చిర్ కాడి ముచ్చట్లు...



వారసులను దించేస్తున్నారు !..

తెలంగాణాలో డీ లిమిటేషన్, మహిళా రిజెర్వేషన్ల నేపథ్యంలో రానున్న జమిలి ఎన్నికల సందర్భంలో రాజకీయ వారసులను బరిలో దించే వ్యూహ రచనలు జరుగుతున్నట్ల సమాచారం.

ఈ నేపథ్యంలో ముందుగానే రెండు రాజకీయ కోయిలలు కర్చీప్ రాజకీయ గానం ఆలపించడం రాజకీయ వర్గాల్లో చర్చ సూరువైంది.

రాష్ట్ర మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, కొండా మురళి పటేల్ లు కుటుంబాలనుంచి వారసులను రాజకీయ ప్రజా ప్రతినిధుల ఎన్నికల బరిలో దింపే సంకేతాలలీకులు బహిరంగంగా ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో వారి భవిష్యత్తు రాజకీయాల పై కూడికలు... తీసివేత లెక్కలతో కుస్తీ పడుతున్నారు.

తెలంగాణలో వచ్చేవి జమిలి ఎన్నికలేనని.. రానున్న ఎన్నికలలో తన కుమారుడు ఎంపీ లేదా ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని.. తాను ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటానంటూ తాజాగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మండలి చైర్మన్గా తన పదవీ కాలం పూర్తయ్యక.. అవకాశం వస్తే మండలిలోనే కొనసాగుతానన్నారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)తో కొత్త నియోజకవర్గాలు ఏర్పడుతాయని, పలు నియోజకవర్గాలలో మార్పులు చోటుచేసుకుంటాయని, పునర్విభజనతో, మహిళా రిజర్వేషన్లతో ఏర్పడే రాజకీయ ప్రభావాలను ఇప్పుడే అంచనా వేయలేమని కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. గుత్తా తను ప్రత్యక్ష ఎన్నికలలో పోటీ చేయబోనంటూనే.. తనకు బదులుగా కుమారుడు అమిత్ రెడ్డి పోటీ చేస్తారంటూ ముందస్తుగా వచ్చే ఎన్నికలలో సీటు కోసం కర్చీఫ్ వేసేశారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లోనూ అమిత్ రెడ్డి కోసం గుత్తా టికెట్ ప్రయత్నం చేశారు. అయితే వచ్చే ఎన్నికలలో సీట్ల పెంపుతో ఆయనకు ఏదో ఒక స్థానంలో టికెట్ దక్కనుందనే ఆశాభావంతో ఉన్నారంటే..!ఆయనలో ఇంకా పదవి వ్యామోహం తగ్గలేదు అన్నది చెప్పాకనే చెప్పింది గమనార్హం. ఆయనకు, తనయునికి కూడా టికెట్ కోట్టే వ్యూహంలో రాజకీయ చదరంగంలో అయన పావులు కదూపుతున్నట్లు అయన మాటల్లో అర్థం అవుతుండని చెప్పవచ్చు.

గుత్తా రాజకీయ నడిచే బస్సు ప్రయాణంలో

వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొండా మురళీధర్ పటేల్ కూడా ప్రయాణం జత కట్టానున్నారు.

కొమ్మాల జాతరలో కొండా మాట్లాడుతూ.. పరకాలలో తమ అడ్డా... బరిలో ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇక్కడి నుంచి వచ్చే ఎన్నికల్లో తన బిడ్డ కొండా సుస్మిత పటేల్ పోటీ చేస్తుందంటూ ముందస్తు ప్రకటన చేసేశారు.

ప్రస్తుతం కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా.. కూతురికి వచ్చే ఎన్నికలలో పరకాల సీటు టికెట్ కోసం కర్చీఫ్ వేసేశారు..

అంటే వచ్చే ఎన్నికల్లు వారసుల రాజకీయ నామ సంవత్సరంకానుందా...?

ఈ నాయకులని రాజకీయ భవిష్యత్తు నమ్ముకొని ఉన్నా సెకండు బ్యాచ్ ఆశలు అందని ద్రాక్షేనా...!

ఇప్పటికైనా లీడర్ ఎదగండి... పొలిటిషన్ల కాడ అనుచరులుగా ఉంటే వాళ్ళు రాజకీయాలు చేస్తారు.

ఆ రాజకీయమే వారసులకి “దస్తి “ వేయడం అర్థమైందా...!

చెప్పాల్సింది చాలావుంది..

చదవాల్సింది మిగిలే ఉంది....

**సకినాల సుధాకర్ పటేల్ సీనియర్ జర్నలిస్ట్**

# శిల్పకళా వేదికలో తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ





**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 6:-**

రంగారెడ్డి జిల్లా: శుక్రవారం శిల్పకళా వేదికలో తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ నిర్వహిస్తున్న ధన్యవాదాలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం మీది మీరంతా కోరుకుంటే , ప్రజా పాలన రావాలి, ప్రజల జీవితాల్లో మార్పు రావాలన్న బలమైన ఆకాంక్షతో 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. 2023 లో మా దగ్గర అధికార యంత్రాంగం, అక్రమ సంపాదన లేదు. అక్రమ కేసులు, అక్రమ సంపాదనతో ఆధిపత్యాన్ని చెలాయిస్తున్న ఒక వైపు, చచ్చినా సరే ఎన్నికల్లో గెలవాలని చిత్తశుద్ధి తో మేం చేసిన ప్రయత్నం మరో వైపు మాటలు, మూటలతో అయితే మేం ఎన్నికల్లో గెలిచేవాళ్లం కాదు. చాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగు తోంది. పోరాటంలో కొంత మంది ప్రాణాలు కూడా పోయాయి. ఎలా అయితే సాధించుకోవాలన్న తపనతో కొందరు ప్రాణ త్యాగాలు చేశారు. ఎన్నో చిక్కుముడులు, కమిషన్లు, తర్జనభ ర్జనలు జరిగాయి. 20 ఏళ్ల నుంచి ఈ సమస్యను ప్రత్యక్షంగా నేను చూస్తూ వస్తున్నాను. మీరు కొట్లాడిన ప్రతి సందర్భంలో నా చేతనైనా సాయం చేస్తూ వచ్చాను. క్రిష్ణ మాదిగ, సతీష్ మాదిగ నా దగ్గరకు వచ్చినప్పుడు చేతనైన సాయం చేసి అండగా నిలిచాను. అసెంబ్లీలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు ఆ నాటి పాలకులు సండ్ర వెంకటవీరయ్య, సంపత్ కుమార్ తో పాటు నన్ను బయటకు గెంటివేశారు. నాకు మహాభారతంలో కర్ణుడు, బార్బరీకుడు అనే పాత్రలు ఇష్టం. కర్ణుడికి అవమానం జరిగినప్పుడు పోరాటం చేశారు.. మిత్రధ ర్మాన్ని నేరవేర్చాడు. నేను కూడా మిత్రధర్మాన్ని నిర్వర్తించాను.. మాదిగలకు నేను అం డగా నిలబడ్డాను. ఘటోత్కచుని కుమా రుడు బర్బరీకుడు.. బలహీనుల పట్ల నిలబడి కొట్లాడటం అనే గొప్ప లక్షణం ఉన్నవాడు. వర్గీకరణ లో న్యాయం ఉంది.. మీరు బలహీనులు కాబట్టే నేను మీకు అండగా నిలబడ్డాను. రాజకీయపరమైన ఒత్తిడి వచ్చినా మాదిగల పక్కన నిలబడ్డాను.. నా ప్రయత్నంలో మంత్రి వర్గ సహచరులు, అధికారులు సమయస్పూర్తిని చూపించి అండగా నిలబడ్డారు.. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత వర్గీకరణను అమలు చేసిన మొదటి రాష్ట్రం మనదేనని, వర్గీకరణ అన్ని సమస్యలకు పరిష్కారం చూపించకపోచ్చు.. ప్రమోషన్లు, ఉన్నత విద్య, భూములు , లిడ్ క్యాప్ భూములను కాపాడుకోవడం వంటి సమస్యలను పరిష్కరించడం పెద్ద విషయం కాదు. ముందుండి సమస్యలను పరిష్కరిస్తున్నప్పుడు వెనుక నుంచి జరిగే దాడులను మీరు ఆపాలి. వెనక నుంచి జరిగే దాడుల విషయంలో మీ జాతి నాకు అండగా ఉండాలి. నిరంతరం అప్రమత్తంగా ఉండి సమస్యలను అర్థం చేసుకుని ముందుకు వెళ్లాలి. ప్రభుత్వానికి కళ్లు, చెవులు, బ్రాండ్ అంబాసిడర్లు నా ప్రభుత్వ ఉద్యోగులే. 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తీసుకున్నాం. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం.. ప్రతిపేద వాడికి రేషన్ కార్డు అందాలంటే మీరు కష్టపడి పని చేయాలి. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి కోసం పేదలు ఎదురు చూస్తున్నారు. అత్యంత వెనుకబాటు తనంలో మాదిగ జాతి ఉంది. ప్రభుత్వ. ఉద్యోగులు వాళ్లకు అండగా ఉండాలి. సంక్షేమం, అభివృద్ధిని అందించాలన్నదే మా సంకల్పం. ప్రతి నెల 1000 మంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అవుతున్నారు.. నెలకు 1000 కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాల్సి వస్తోంది.. అయినా సమన్వయం చేసుకుని ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాం. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులది. అక్రమాలను అరికట్టి ఖజానా కు నిధులు తీసుకువస్తే పది మందికి సహాయం అందుతుంది.. గతంలో జాగీరుదారులు, జమీందార్ల దగ్గర వేలాది ఎకరాల భూములు ఉండేవి. అసైన్డ్ భూముల విషయంలో ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుంది. పంచడానికి ప్రభుత్వం దగ్గర భూములు లేవు. ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు పరిమితంగా ఉంది. దారిద్ర్య రేఖ లో ఉన్న జాతి ముందుకు నడవాలంటే విద్య అవసరం. నా దగ్గర ఉన్న విద్యా శాఖలను ప్రక్షాళన చేస్తున్నాను. నాణ్యమైన విద్య కోసం ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు కాస్మోటిక్ , డైట్ ఛార్జీలు పెంచాం. విద్య ఒక్కటే మీ జీవితంలో మార్పు తీసుకువస్తుంది. అవకాశం వస్తే పది మందికి సాయం చేస్తారనే మంచి పేరు మీరు, నేను తెచ్చుకోవాలి. మీ జాతి కోసం ఏం చేయాలో అన్ని చేస్తాం. మీ హక్కులను చట్టబద్ధం చేసి కాపాడుతాం. చట్టబద్ధమైన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మీది..గత ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చింది..చెప్పులు కుట్టుకొమ్మని చెప్పింది. బర్రెలు,గొర్రెలు , చేపలు కాదు.. చెప్పుకుట్టుకున్న జాతి ఈ రాజ్యాన్ని నడపాలి. కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు కావాలి. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి అని ఆయన అన్నారు. నా శక్తి ఉన్నంత వరకు మీకు సాయం చేస్తాను. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మీరాకుమార్ ఎలా పనిచేశారో అలాంటి స్పూర్తితో పనిచేస్తా. ఎస్సీ వర్గీకరణ చేసినప్పుడు రేవంత్ మాదిగ, బీసీలు రేవంత్ యాదవ్, వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి ఇస్తే రేవంత్ ముదిరాజ్ అని, సిక్కులు సర్దార్ రేవంత్ అని అసదుద్దీన్ కు సాయం చేశానని రేవంతుద్దీన్ అని నన్ను అన్నారు. ఎలా పిలిచినా ఇబ్బంది లేదు. నేను అందరి వాడిని సీఎంగా వచ్చిన అవకాశాన్ని పది మంది కి సహాయం చేయడానికే అని భావిస్తున్న వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని మీ జాతికి చేయూత ఇచ్చినప్పుడే నాకు నిజమైన సంతోషం కల్గుతుందనీ అన్నారు.

# పోరండ్లలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఏర్పాటు -- నూతన అధ్యక్షుడిగా తవిటి అంజయ్య ఎన్నిక .



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పోరండ్ల గ్రామలో గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ కృష్ణయ్య ఆధ్వర్యంలో... గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ కృష్ణయ్య మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ఏర్పాటు నూతన అధ్యక్షుడు ఎన్నికలు బిఆర్ఎస్ గ్రామశాఖా అధ్యక్షుడు తవిటి అంజయ్య,ప్రధాన కార్యదర్శి మున్నానూరు మాణిక్యం,ఉపాధ్యక్షుడు తవిటి రవి,యూత్ అధ్యక్షుడు యూత్ ఉపఅధ్యక్షులు మహేష్,పెంజర్ల శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు బీసీ అధ్యక్షుడు ఎర్ర రాజు,బీసీ ఉపాధ్యక్షుడు పిప్పళ్ళ గణేష్, ఎస్సీ అధ్యక్షుడు మోడీ మైపాల్, ఎస్సీ ఉపాధ్యక్షుడు మోడి గణేష్, మైనార్టీ అధ్యక్షుడు ఎండి షశీషాద్దీన్, ఉపాధ్యక్షుడు యండి మథిన్,మహిళా అధ్యక్షురాలు మోడీ ప్రేమలత, మహిళా ఉపాధ్యక్షురాలు రాశేమా, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్టీ పెద్దలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. అధ్యక్షత వహించినటువంటి పెద్దలు మాజీ ఎంపీటీసీ హనుమగళ్ళ చంద్రయ్య,జయమ్మ కృష్ణయ్య సర్పంచ్,పిప్పళ్ళ ముత్యం,మాజీ సర్పంచ్ మున్ననూరు ఓంకా, దయ్యాల బాలరాజ్, తవిటి నరసింహ యాదగిరి, చంద రాజు, పిప్పళ్ళ చిన్న ముత్యం, సంగం లింగమ్మ, సంగం పోశయ్య, తవిటి జంగయ్య,ఈరామౌని శ్రీనివాస్, మోడీ శేఖర్, మోడీ యాదయ్య, జి రామ్ రెడ్డి, గుండంబై శ్రీకాంత్ రెడ్డి,ఎండి గౌస్, ఎర్ర సాయిలు,బిర జంగయ్య, ఎర్ర జంగయ్య వడ్డే శ్రీనివాస్

# కెఎల్ఆర్ కి శుభలేఖను అందజేసిన కాకి ఈశ్వర్ ముదిరాజ్

**- కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కి ఆహ్వాన పత్రిక ఇచ్చిన ముదిరాజ్ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్**



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం తుక్కుగూడ లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కి పెండ్లి పత్రిక ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ . తమ కుమారుడి వివాహానికి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్ మహేశ్వరం గ్రామ మాజీ ఉప సర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్ . కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు గదగుటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ యూత్ అధ్యక్షులు స్వర్ణ గంటి ఆకాష్ .తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి రూ.5లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి ):**



మండల పరిధిలోని కుంటపల్లి వద్ద 2025లో కరెంటు షాక్ తో మరణించిన మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామానికి చెందిన డిగోజు వెంకన్న కుటుంబానికి టీఎస్ ఎస్పీడీసీఎల్ సంస్థ నుండి మంజూరైన రూ.5 లక్షల చెక్కును శుక్రవారం మండల విద్యుత్ శాఖ ఏఈ రమేష్ మృతుని భార్య డిగోజు లక్ష్మికి అందజేశారు. మృతుని కుటుంబానికి ఇన్సూరెన్స్ అందించి అండగా నిలిచిన టిఎస్ ఎస్పీడీసీఎల్ సంస్థలతో పాటు సీఎండీ, ఎస్ఈ శ్రీనివాస్ లకు కుటుంబ సభ్యులతో పాటు విద్యుత్ శాఖ ఏఈ రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

## గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రజాసంఘాల అధ్యక్షులు కంబాల పెళ్లి భాస్కర్






**ఆరుట్ల** గ్రామంలో గోగి రెడ్డి సుధాకర్ రెడ్డి తను చేసిన టమాట తోట తెంపకుండా చెట్టుపైనే వదిలేస్తున్నారు కూరగాయలకు సరైన ధరలు లేక రైతంగం అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తక్షణమే స్పందించి రైతులకు నష్టపరిహారం తో పాటు రైతుబంధు వేయాలి ఇంకా కొంతమంది రైతులకు రుణమాఫీ కాక ఇబ్బంది పడుతున్నారు వారికి కూడా ప్రభుత్వం రుణమాఫీ రైతుబంధు లేచి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం రైతు లేనిదే రాజ్యం లేదని అనేక వేదికలలో మాట్లాడుతారు రైతు కష్టానికి తగ్గ ఫలితం రాక గోరు పెడుతున్నారు రైతు కన్నీరు పెడితే రాజ్యానికే మంచిది కాదు రైతుకు మేమున్నామని భరోసా ఇచ్చి రైతులను ముందుకు తీసుకురావాలి దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి అప్పుడే రైతు ఆనందపడతాడు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం ఇందులో పాల్గొన్న రైతులు వస్పురి నరసింహ గోగిరెడ్డి ప్రేమలమ్మ శ్రీకాంత్ రెడ్డి ఆర్లపర్వతాలు జోగు వినోద్ తదితరులు పాల్గొన్నారు

# నూతన ఆవిష్కరణలు చేయాలి







**ఓయూ ఫిజిక్స్ విభాగం హెచ్ ఓడి డాక్టర్ ఎం.ప్రసాద్**

హైదరాబాద్,ఫిబ్రవరి 06: వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను పెంచుతాయని ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం హెచ్ ఓడీ డాక్టర్ ఎం.ప్రసాద్ అన్నారు. జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డి. జోసఫిన్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో 'న్యూరోనోవా సైన్స్ ఫెస్ట్' ను నిర్వహించారు. విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన ప్రాజెక్టులను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిశోధనలపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులు పరిశోధనా రంగంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. యువత తమ బాధ్యతలను గుర్తించి సరైన మార్గంలో పయనించాలని కోరారు. కొత్త పరిశోధనలు చేస్తూ విద్యార్థులు శాస్త్రవేత్తల స్థాయికి ఎదగాలని అన్నారు. మానవ వికాసానికి కొత్తక్రొకొ ఆవిష్కరణలు జరపవలసి ఉంటుందని అన్నారు. విద్యార్థి దశలో పరిశోధన తత్వాన్ని విజ్ఞాన ప్రదర్శనల ద్వారా చేకూరుతుందని అతను చెప్పారు. ప్రతి విద్యార్థి విజ్ఞాన ప్రదర్శన పోటీలో పాల్గొని తన విజ్ఞతను ప్రదర్శించాలని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ర్యాంప్ వాక్ ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో జాగృతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఓ.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డి. జోసఫిన్ రెడ్డి, కార్యదర్శి ఎ. శశికిరణ్ రెడ్డి, ఎన్. నీతారెడ్డి, సంతోష్ రెడ్డి, మధుసూధన్, ఓఏ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు వినియోగించుకోవాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత**




**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 6:-** "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు వినియోగించు కోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఎస్ రజిత తెలిపారు. అన్ని వయసుల వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. నిర్దేశిత రోజులలో నాలుగు దశలలో నిర్వహిస్తామని వివరించారు. మొదటి దశలో మార్చి 6 నుండి మార్చి 31 వరకు గర్భిణీలు, వృద్ధులకు రక్తహీనత నిర్ధారణ పరీక్షలు తెలంగాణ దయాగ్నొస్టిక్స్ సెంటర్ ద్వారా ఆరోగ్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు, ఆర్ బీ ఎస్ కే బృందాలు, ఇతర వైద్య సిబ్బందికి గర్భిణీ స్త్రీలకు , తల్లులకు అందవలసిన పోషకాహారము, వ్యాధినిరోధక టీకాలపై అవగాహన కల్పించడంతోపాటు గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్లపై ఆరోగ్య పరీక్షలు ప్రత్యేక వైద్య నిపుణుల ప్రసూతి స్త్రీ రోగనిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, నేత్ర, కీళ్ల ఎముకల, దంత వైద్య నిపుణులతో పాటు జనరల్ మెడిసిన్ వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8వ తేదీన గర్భాశయ క్యాన్సర్ రాకుండా స్త్రీలకు హెచ్ పీవీ వ్యాక్సిన్ ఇస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులతో

ఈ తేదీల్లో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ నెల (మార్చి )

7వ తేదీన హనుమాజిపేట,

9వ తేదీన కోనరావుపేట,

10 వ తేదీన లింగన్నపేట,

11 వ తేదీన పోతుగల్,

12 వ తేదీన విలాసాగర్,

13 వ తేదీన ఎల్లారెడ్డిపేట,

14 వ తేదీన పెద్దలింగాపూర్,

16 వ తేదీన నేరెళ్ల,

17 వ తేదీన తంగళ్ళపల్లి,

18 వ తేదీన కొదురుపాక,

20 వ తేదీన సిరిసిల్లలోని సుందరయ్య నగర్ అర్బన్ హెల్త్ సెంటర్,

23 వ తేదీన సిరిసిల్లలోని అంబేద్కర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ నగర్,

24వ తేదీన చీర్లవంచ,

25 వ తేదీన బోయినపల్లి, 26 వ తేదీన కోనరావుపేట,28 వ తేదీన పోతుగల్,

30 వ తేదీన విలాసాగర్,

ఈ నెల (మార్చి) 31 వ తేదీన సిరిసిల్లలోని సుందరయ్య నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ లో ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య ఆరోగ్య శిబిరాలు, పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత తెలిపారు.

# హైకోర్టు ఆదేశించిన స్పందించని కాంగ్రెస్ ప్రభుత్వం

**- తెలంగాణ ఉద్యమకారుల దళిత పోరం గౌరవ అధ్యక్షులు టిఎన్. వంశీకృష్ణ తిలక్**




**హైదరాబాద్, మార్చి 06:** తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు పెన్షన్ ఐడి కార్డులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల దళిత పోరం గౌరవ అధ్యక్షులు టిఎన్. వంశీకృష్ణ తిలక్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ఆయన మాట్లాడుతూ..ఉద్యమకారులకు వసతులు కల్పించాలని 8 వారాల లోపు అమలు చేయాలని హైకోర్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆదేశించిందని తెలిపారు. ఉద్యమకారులను అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల దళిత పోరం రాష్ట్ర అధ్యక్షులు కర్రి సునీల్ కుమార్ మాట్లాడుతూ. మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడింది, జండా మోసింది.. దప్పు కొట్టింది.. ధర్నాలు చేసింది.. టిఆర్ఎస్ జండా పట్టి. ముందు ఉద్యమాలు నడిచింది దళితులేనన్నారు. దళితులంటే ఎస్సీలు, బీసీలు ఎస్టీలు, మైనార్టీలు అగ్రవర్ణ పేదలందరూ కూడా అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో దళిత సామాజిక వర్గం కిందకే వస్తారని అన్నారు. ఇలాంటి నిరుపేదలకు తీవ్రంగా అన్యాయం జరిగిందని అన్నారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచిన కూడా.. పాలకులు తెలంగాణ ఉద్యమకారులపై.. కక్షపూరితంగా ఉన్నారని.. ఇకనైనా ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమకారుల దళిత ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరాటాల రామన్న మాట్లాడుతూ.. మేము తెలంగాణ రాష్ట్రంలో.. అన్ని పార్టీలలో ఉన్న ఉద్యమకారులను కలుపుకొని. తెలంగాణ ఉద్యమకారుల హక్కులు నెరవేర్చటందుకు. పార్టీలకతీతంగా కుల మతాలకతీతంగా ఉద్యమం చేస్తున్నామని, తెలంగాణ ఉద్యమకారులను టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, ఇలాంటి మిగతా పార్టీలు కూడా.. ఉద్యమకారులను గౌరవించడం లేదని అన్నారు. కార్యక్రమంలో పెద్దలు బాలయ్య, డాక్టర్ మహిపాల్, ఉద్యమకారుడు మహేష్ రెడ్డి, మాస్టర్ విక్రమ్, కేబి శ్రీధర్. భాస్కర్, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 6:-** మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన – – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికను రూపొందించిందన్నారు. పట్టణాలు, గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.





ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించి ప్రభుత్వం పట్ల ప్రజలకు నమ్మకం పెరిగేలా వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని, వాటిని ప్రజలకు వివరిస్తూ 99 రోజుల ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి రాధిక భూపతి రాజు, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమతి గజవాడ లావణ్య, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్స్, బ్లాక్ మండల అధ్యక్షులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మూసి సుందరీకరణ అనే పేరుతో జరుగుతున్న అన్యాయాలపై బాధితుల పక్షాన పోరాటానికి గళం విప్పిన సందర్భంగా, గౌరవనీయులు కేటీఆర్



విచ్చేసిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్వచ్ఛందంగా వచ్చి సహకరించిన ప్రజలకు, తాజా మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, ఉద్యమకారులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ విభాగ సభ్యులు, అభిమానులు మరియు మహిళామణ ులందరికీ పేరుపేరునా హృదయపూ ర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.మీ అందరి సహకారం, ఐక్యత మరియు పోరాట స్ఫూర్తి ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తూ..

**ఇట్లుమీ సేవకుడుదేవి రెడ్డి సుధీర్ రెడ్డిఎమ్మెల్యే, ఎల్బీనగర్**

# కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ బెల్ట్ ప్రదానం







**హైదరాబాద్, మార్చి 06:** కరాటేలో 2025 – 2026 విద్యా సంవత్సరానికి గాను బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష మార్చి 6న శుక్రవారం బడిచౌడి లోని కేంబ్రిడ్జ్ హై స్కూల్లో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని సమురాయ్ ప్రొఫెషనల్ కరాటే వ్యవస్థాపకుడు, డైరెక్టర్, ఇండియా స్టైల్ చీఫ్ క్యోషి సిద్ధార్థ్ షా మార్గదర్శకత్వంలో నిర్వహించారు.ఈ పరీక్షను కిక్కర్స్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ ఫెడరేషన్ గ్రాండ్ మాస్టర్ చీఫ్ ఎగ్జామినర్ మాస్టర్ బి. నాగరాజ్ పర్యవేక్షణలో నిర్వహించారు. జనగాం జిల్లాకు చెందిన ఫైటర్స్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నుండి మాస్టర్ కె. కార్తీక్ గ్రేడింగ్‌కు ఎగ్జామినర్‌గా వ్యవహరించారు.గ్రేడింగ్ పరీక్ష సమయంలో, విద్యార్థులు కటా, దాడులు, కిక్‌లు, బ్లాక్‌లు, పంచ్‌లు, ఆయుధ శిక్షణ మరియు స్పారింగ్‌తో సహా వివిధ కరాటే పద్ధతులను ప్రదర్శించడం ద్వారా వారి నైపుణ్యాలను మరియు క్రమశిక్షణను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో కేంబ్రిడ్జ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఝాన్సీ మేడమ్, కేంబ్రిడ్జ్ హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీ శాంతన్ కుమార్ మరియు వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి వినతిని జె పాల్గొన్నారు, వారి ప్రోత్సాహం మరియు మద్దతు విద్యార్థులను ప్రేరేపించింది. బెల్ట్ గ్రేడింగ్ పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో మరియు విద్యార్థులలో మార్షల్ ఆర్ట్స్‌ను ప్రోత్సహించడంలో సహకరించినందుకు పాఠశాల యాజమాన్యం మరియు ప్రముఖులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

హైదరాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

# అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.**






**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 6:-** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై మహబూబాబాద్ ఐడీఓసి కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సి రవీందర్ రావు, శాసన సభ్యులు మురళి నాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజ, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరతను తీర్చాలని, అవసరమైన సిబ్బందిని నియమించు కోవాలని చెప్పారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి కొరత ఉండకుండా చూడాలని సూచించారు. ఉపయోగంలో లేని వైద్య పరికరాలను తొలగించి, అవసరమైన పరికరాలకు తగిన సిబ్బందిని నియమించి వాటిని సమర్థంగా వినియోగంలోకి తేవాలని పేర్కొన్నారు. పాఠశాలల వాహనాలు ఫిట్ నెస్ లేకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు కఠిన ంగా వ్యవహరించాలని సూచించారు. జిపిఆర్ఎస్ ద్వారా పాఠశా ల వాహనాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. స్లమ్ ఏరియాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఉందిం మ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి, ఎక్కడైనా నిధులు మంజూరు సమస్య ఉంటే నివేదికలు పంపాలని తెలిపారు. ప్రతి హస్టల్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించి తనిఖీలు చేయాలని, విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని తెలిపారు. మార్చి నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, గ్రౌండ్ కాని ఇండ్లు లబ్ధిదారుల నుండి అంగీకారాన్ని తీసుకుని రద్దు చేయాలని తెలిపారు. అనర్హులకు ఇండ్లు ఇస్తే కలెక్టర్లు భాద్యులు అవుతారని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో పాత ఇల్లు ఉన్న ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చెస్తే ఆటంకాలు కలిగించొద్దని అటవీ అధికారులను ఆదేశించారు. వినియోగంలో లేని పాత భవనాలను తొలగిం చాలని, ముఖ్యంగా పాఠశాలలు తొలగించి నూతన భవనాలు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. వినియోగంలో ఉన్న భవనాలకు రంగులు వేయాలని తెలిపారు. అర్హులైన మహిళలను మహిళ సంఘాలలో సభ్యులుగా చేర్చాలని తెలి పారు. మహిళల పథకాలకు సంబంధించి అన్ని పథకాలు ఈ 99 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో ఒక్కో ఎకో పార్కులు ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుని ప్రతిపాదనలు ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి వచ్చిన మహిళకు హెచ్ ఐ వి పాజిటివ్ ఉంటే నెగిటివ్ అని తప్పుడు ధ్రువీకరణ ఇచ్చారని మహబూబాద్ శాసన సభ్యులు మురళి నాయక్ చేసిన ఫిర్యాదుపై తక్షణమే విచారణ నిర్వహించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ కు సూచించారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిన్టెండెంట్ సమా వేశానికి గైర్హాజరు కావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఛార్జ్ మెమోజారీచేయాలనిమంత్రిపొంగులేటి కలెక్టర్ కు సూచించారు.

# తెలంగాణ ప్రభుత్వంపై ప్రజల్లో రాజకుంటున్న వ్యతిరేకత...?

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రజల్లో అసంతృప్తి, వ్యతిరేకత వ్యక్తమవుతోందనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో మొదలైంది.బీఆర్ఎస్,బీజేపీ నాయకులు ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు,డెమోలిషన్లు,భూముల వినియోగం,హామీల అమలు లోపాలను ఎత్తి చూపుతున్నారు. అయితే,ఇటీవల పంచాయితీ రాజ్, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, ప్రభుత్వం ప్రారంభించిన "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక"

కార్యక్రమానికి అనుకూలంగా వచ్చాయని ప్రభుత్వం చెప్పుకుంటుంది.ఇది రాష్ట్ర రాజకీయాల్లో నెలకొన్న తాజా పరిస్థితులకు విభిన్న చిత్రంగా కనిస్తున్నది.ఇదిలా ఉంటే హైడ్రా చర్యలు,గత రెండు నెలలుగా జరుగుతున్న కొన్ని సంఘటనలు ప్రజల ఆగ్రహాన్ని రెచ్చగొట్టాయి. హైదరాబాద్‌లో గాంధీ సరోవర్ ప్రాజెక్టు కింద అపార్ట్‌మెంట్లు,ఇళ్లు కూల్చివేతల విషయంలో స్థానికులు నిరసనలు చేపట్టారు.ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇళ్లు జేసీబీలతో కూల్చివేయడం,మైనింగ్ దందాలు,భూముల వినియోగం మార్పుల (కంచ గచ్చిబౌలి,షారదా పీఠం వంటి ప్రాజెక్టుల్లో యు-టర్నులు) పై విమర్శలు వచ్చాయి.సోషల్ మీడియాలో "ప్రజా పాలన కాదు,బుల్‌డోజర్ రాజ్యం" అనే హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండ్ అవుతున్నాయి.బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్,హరీష్ రావు "రైతు బంధు ఇవ్వలేకపోయిన ప్రభుత్వం గాంధీ కుటుంబానికి వేల కోట్లు ఇస్తోంది" అని ఆరోపిస్తున్నారు.హిందూ దేవతలపై సిఎం చేసిన వ్యాఖ్యలు,అసెంబ్లీలో ప్రభుత్వ వ్యతిరేకులకు ''నాలుకలు కోసేస్తా" వంటి వ్యాఖ్యలు కూడా వివాదాలకు దారితీశాయి. అయినప్పటికీ,ఫిబ్రవరి 2026లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 116 మున్సిపాలిటీల్లో 64-83 వరకు గెలిచి,2,996 వార్డుల్లో సగం కంటే ఎక్కువ (సుమారు 51-52%) సీట్లు సాధించింది. బీఆర్ఎస్ 13 మున్సిపాలిటీలకు పరిమితమైంది. ఇది ప్రజల్లో పెద్దగా వ్యతిరేకత లేదని సూచిస్తోంది.ప్రభుత్వం తన సంక్షేమ పథకాలు (6గ్యారెంటీ హామీలు),అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో చేరువ చేయడానికి మార్చి 6 నుంచి 99 రోజుల "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక"ను ప్రారంభించింది.సీఎం ఎ.రేవంత్ రెడ్డి కలెక్టర్ల సమావేశంలో "అర్హులందరికీ పథకాలు అందాలి,పని చేయని అధికారులు తప్పుకోవాలి" అని స్పష్టమైన హెచ్చరికలు జారీచేశారు. కానీ,"కొన్ని స్థానిక సమస్యలు (డెమోలిషన్లు,భూమి వినియోగం) పై అసంతృప్తి ఉంది.అయితే, ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించడం,ప్రభుత్వం స్పందనాత్మక చర్యలు తీసుకోవడం వల్ల వ్యతిరేకత వ్యక్తమైనా పూర్తి స్థాయి 'ఉద్యమం'గా మారలేదు.కానీ, రాబోయే రోజుల్లో 2028 అసెంబ్లీ ఎన్నికల వరకు ఈ సమస్యలు ఎలా పరిష్కరించబడతాయో చూడాలి.

ప్రజలు ఏమంటున్నారు? సోషల్ మీడియా,స్థానిక సర్వేల్లో యువత,రైతులు,పట్టణ మధ్యతరగతి నుండి మిశ్రమ స్పందన కనిపిస్తోంది.కొందరు "మార్పు కోసం ఓటు వేశాం కానీ, అనుకున్నంత మార్పు కనిపించడం లేదని అంటే,ఇప్పుడు ఫలితాలు ఒక్కక్కటి వస్తాయని ఆశిస్తున్నామని మరికొందరు,పాత ప్రభుత్వం కంటే మెరుగు" అని ఇంకొందరు,ప్రజలకు ప్రజా పాలన అందుతుందని కొందరు సమర్థిస్తున్నారు.ప్రజాభిప్రాయం ఎలా ఉన్నా తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు మాత్రం ఎప్పుడూ హాట్ హాట్ గా హీట్ పుట్టిస్తూనే ఉంటాయి.ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించి, నిరసనలను సానుకూలంగా మార్చుకుంటేనే ఏ ప్రభుత్వమైనా దీర్ఘకాలికంగా ప్రజల ఆమోదం పొందగలదు.ప్రస్తుతం ప్రజావ్యతిరేకత 'వ్యక్తమవుతున్న సంకేతలు వస్తున్నాయి.కానీ, వ్యతిరేకత 'నియంత్రణలో ఉందని చెప్పవచ్చు.రాష్ట్ర ప్రభుత్వం దీన్ని తేలికగా తీసుకుంటే రాబోయే రోజుల్లో ప్రజల్లో నుండి తీవ్రమైన వ్యతిరేకతగా మారే అవకాశం కూడా లేకపోలేదు.కాబట్టి ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేసే విషయంలో కొత్తగా చేపట్టే కార్యక్రమాల విషయంలో, పరిపాలనా పరమైన లోపాలను సవరించుకొని,ప్రజల్లో ఏ అంశాలపై వ్యతిరేకత వ్యక్తం అవుతుందో గ్రహించి,వాటిని సరిదిద్దుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. లేనియెడల రాబోయే రోజుల్లో 'ప్రజా పాలన' అనేది ప్రజలకు దూరంగా జరిగే ప్రమాదం లేకపోలేదు. భవిష్యత్ లో రానున్న ఫలితాలు ప్రభుత్వం ఇకపై తీసుకోబోయే చర్యలపై ఆధారపడి ఉంటాయని చెప్పకతప్పదు.

**గంట సోమన్న,సీనియర్ జర్నలిస్ట్.**

# తిప్పాయిగూడలో ఉపాధి కూలీల సమస్యలపై సీపీఎం నాయకుల పరామర్శ

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 6:-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తిప్పాయిగూడ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీల సమస్యలను తెలుసుకునేందుకు సీపీఎం పార్టీ నాయకులు గ్రామాన్ని సందర్శించారు. సీపీఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పాల్గొని కూలీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు ఉపాధి పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, వేతనాల చెల్లింపులో జరుగుతున్న ఆలస్యం, పనిదినాల కొరత వంటి సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిని శ్రద్ధగా విన్న జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదల జీవనాధారానికి ఎంతో కీలకమని తెలిపారు. కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించాలి, ఎక్కువ పనిదినాలు కల్పించాలి, పనులు పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య, మండల నాయకులు ఆవుల యాదయ్య, శాఖ కార్యదర్శి బుర్రి సుధోర్, పార్టీ సభ్యులు ఒగ్గు ప్రభాకర్, బుర్రి యాదయ్య, వలిగొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించే వరకు పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

# ఇండియా టుడే కాన్‌క్లేవ్ 2026కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆహ్వానం.



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 6:-** మార్చి 13, 14 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న ప్రతిష్టాత్మక 'ఇండియా టుడే కాన్‌క్లేవ్' సదస్సులో ప్రసంగించాలని కేటీఆర్‌కు ఆహ్వానం అందింది. ఇప్పటివరకు ఈ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి దేశాధినేతలతో పాటు ముకేశ్ అంబానీ, ఆనంద్ మహీంద్రా, గీతా గోపీనాథ్ వంటి పారిశ్రామిక ఆర్థిక రంగ నిపుణులు ప్రసంగించారు. ఈ వేదికపై ప్రసంగించిన ప్రపంచస్థాయి దిగ్గజాల సరసన కేటీఆర్ చేరనున్నారు. భారతదేశపు మారుతున్న రాజకీయ, ఆర్థిక ముఖచిత్రంపై కేటీఆర్ తన విశ్లేషణను పంచుకోవాలని ఇండియా టుడే గ్రూప్ కోరింది.

# గో సంరక్షణ చట్టాలను అమలు చేయాలి



**హైదరాబాద్,మార్చి 06:** గో రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం కఠిన చట్టాలను తెచ్చినప్పటికీ, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసినప్పుడే ఆ చట్టాలకు అర్థం ఉంటుందని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ ప్రాంగణంలోని గోశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ ఆధ్వర్యంలో శుక్రవారం గోవులకు ఉచితంగా ఖనిజ మిశ్రమాన్ని, దాణాను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కాచిగూడ లోని గోశాల ఫెడరేషన్ కార్యాలయంమలో ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న మేత ఖర్చులు, మేత భూమల కొరత వల్ల రైతులు ఉత్పాదకత లేని పశువులను పోషించలేక ఇబ్బందులు పడుతునాని పేర్కొన్నారు. కేవలం భావోద్వేగాలతో కాకుండా, శాస్త్రీయ పద్ధతుల్లో గో సంరక్షణ జరగాలని ఆయన సూచించారు. ప్రతి జిల్లాలో యానిమల్ వెల్ఫేర్ ఆఫీసర్లను నియమించాలని అన్నారు. దేశవాళీ ఆవు జాతులను రక్షించుకోవాలని అన్నారు. గోమయం, గోమూత్రం ద్వారా సేంద్రియ ఎరువులు, బయోగ్యాస్ తయారీని ప్రోత్సహించి రైతులకు ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. లయన్స్ ఇంటర్నేషనల్ యానిమల్ వెల్ఫేర్ విభాగం చైర్మన్ ప్రేమ్చంద్ మునోత్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ అధ్యక్షుడు ప్రదీప్ అగర్వాల్, అనురాధ బన్సల్, భక్తరామ్, గోశాల మేనేజర్ ఆర్య సతీష్, తదితరులు పాల్గొన్నారు.







Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR R R DIST., TELANGANA, Published from BATTU.PUBLICATIONS, H.NO PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876